# మనం
## ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

సోమవారం | 24 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 8




## శాస్త్రీయ విద్యాబోధన వల్లే అభివృద్ధి



- ప్రకృతితో మమేకమైతేనే ప్రాథమిక విద్యకు విలువ
- మానవీయ విలువతో కూడిన తరానికి అందరం నడుం బిగించాలి
- నిన్నటి తరాన్ని ఆదరించే నైతికతను విద్యార్థులలో పెంపొందించాలి
- ఆత్మవిశ్వాసంతో బతికే విద్యను నేర్పడం మనందరి బాధ్యత
- మధు విద్యాసంస్థల వ్యవస్థాపకులు మల్లెంపాటి వీరభద్రరావు

2 లో

# నేడు మంత్రి హరీష్‌రావు పర్యటన

### కల్లూరు ,పెనుబల్లి మండలాల్లో అభివృద్ధి పనులకు భూమి పూజ
### సత్తుపల్లి ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య



**సత్తుపల్లి, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** కల్లూరు ,పెనుబల్లి మండలలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు సోమవారం పర్యటించనున్నారని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రకటనలో తెలిపారు, ఉదయం 8:45 నిమిషాలు బేగంపేట ఎయిర్ పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి 10:10 గంటల కు కల్లూరులోని కాకతీయ షుగర్స్ లిమిటెడ్ ప్రాంగణానికి చేరుకుంటారని తెలిపారు. అనంతరం కల్లూరు ఇరిగేషన్ ఆఫీస్ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి, 50 పడకల ఆసుపత్రికి నిర్మాణం కోసం భూమి పూజ చేస్తారని తెలిపారు. 11.00 గంటలకు కల్లూరు మండల కేంద్రంలో జరుగునున్న ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. మధ్యాహ్నం 1.00 గంటకు భోజన విరామం అనంతరం 2.00 గంటల కు రోడ్డు మార్గం ద్వారా పెనుబల్లి చేరుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి భూమి పూజ చేస్తారని తెలిపారు. తిరిగి సాయంత్రం 4.30 గంటలకు కల్లూరు లో ప్రత్యేక హెలిక్యాప్టర్లో బయలుదేరి హైదరాబాద్ చేరుకుంటారని తెలిపారు. మంత్రి హరీష్‌రావుతో పాలు జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొనే ఈ పర్యటనను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరు జడ్పిటిసి సభ్యులు కట్టా అజయ్ బాబు, ఎంపీపీ బీరవెల్లి రఘు, కల్లూరు గ్రామసర్పంచ్ లక్కినేని రఘు, పసుమర్తి చందర్రావు, పలువురు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ఈటల రాజకీయ పరిజ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారు

- ప్రజల దృష్టి మళ్లించేందుకు కాంగ్రెస్ పై ఆరోపణ
- దమ్ముంటే ప్రజా సమస్యలపై కొట్లాడు
- రేవంత్ పై ఆరోపణలు ఖండించిన వి హెచ్

**ఖమ్మం, ఏప్రిల్ 23 (మనం బ్యూరో) :** ఈటల రాజేందర్ రాజకీయ పరిజ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని మాజీ పార్లమెంటు సభ్యులు వి హెచ్ ఆరోపించారు.మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో ఈటల చేసిన ఆరోపణలు ఖండిస్తూ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మాట్లాడుతూ... ఈటేల బీజేపి చేసిన తప్పును కప్పి పుచ్చే పనిలో నిమగ్నమయ్యారని విమర్శించారు.ప్రజా సమస్యలను వదిలేసి కాంగ్రెస్ పై నిరాదరా అరోపణపలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపి ప్రజలకు ఏమి చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికార పార్టీలో ఉన్న రాజేందర్ రాష్ట్రంలో కే సీ ఆర్ అవినీతి పై ఎందుకు ప్రశ్నించడం లేదని అన్నారు. ఏ అధికారం లేకపోయినా సీఎం కే సీ ఆర్ పై కేసులు పెట్టిన దమ్ము ధైర్యం ఉన్న వ్యక్తి రేవంత్ రెడ్డి అని అన్నారు. అలాంటి వ్యక్తి పై ఆరోపణలు చేస్తే సహించేది లేదని అన్నారు. దమ్ము ధైర్యం ఉంటే ప్రజా సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వంతో కొట్లాడలని సవాల్ విసిరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వా ళ్ళ దుర్గా ప్రసాద్, మాజీ మంత్రి సభాని చంద్రశేఖర్, పీసీసీ సభ్యులు,నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, మాజీ ఏమ్మెల్సి పోట్ల నాగేశ్వరావు , బెల్లం శ్రీనివాసరావు, జ్ఞానేశ్వర్, కొత్త సీతారాములు, బొడ్డు బొందయ్య, బేహెచ్ రబ్బానీ, మలీదు వెంకటేశ్వర్లు, సైదులు నాయక్, కిరణ్ కుమార్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల గాలి దుమారం.. వడగండ్ల వాన

### అతలాకుతలమైన ఇల్లందు
- నేలకొరిగిన వృక్షాలు, కరెంటు స్తంభాలు
- అంధకారంలో ఇల్లందు
- స్తంభించిపోయిన పోయిన విద్యుత్ సరఫరా



**ఇల్లందు, ఏప్రిల్ 23 (మనం న్యూస్)** : ఇల్లందు పట్టణ గ్రామీణ ప్రాంతాలలో ఆదివారం సాయంత్ర కాలంలో అకాల విపరీతమైన భారీ గాలి దుమారం తో పాటు వడగండ్ల వానతో రహదారులు మీద భారీ వృక్షాలు పడి ప్రజల రాకపోకలు నిలిచి పోయాయి. కరెంటు స్తంభాలు విరిగిపోయాయి కొంత సేపట్లో ఇల్లందు అతలాకుతలమై పోయింది. భారీ వృక్షాలు సైతం విద్యుత్ లైన్ల పై పడటంతో విద్యుత్ లైన్లు తెగిపోయాయి. ఇల్లందు అంధకారంగా మిగిలిపోయింది. ఇది ఇలా ఉండగా సింగరేణి జీఎం కార్యాలయం నుండి ఆంజనేయస్వామి గుడి వరకు ప్రధాన రహదారి లో చెట్లు నేలకొరిగి విద్యుత్ తీగలు తెగి పోయాయి మరమ్మతులు చేయడానికి ఒకరోజు సమయం పట్టే అవకాశం ఉండొచ్చు అని అధికారులు తెలిపారు. 21 ఫీట్ తిలక్ నగర్ విజయ లక్ష్మి నగర్ ఏరియాలో చెట్ల కొమ్మలు విరిగి ఇళ్లపై పడిపోయాయి దీంతో ఇల్లందులో అకాల వర్షం గాలిదుమారం తో అపార నష్టం వాటిల్లింది సంబంధిత శాఖ అధికారులు సత్వర సహాయక చర్యలు చేపట్టాలని బాధితులు ఆవేదన వ్యక్తం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో మొక్కజొన్న చైన్లు వడగండ్లవాలకు నేలకొరిగాయి మామిడి తోటలు చేతికొచ్చిన కాయలు నేలరాలాయి దీంతో మామిడి రైతు దిక్కుతోచని పరిస్థితిలో బోరుణ వినిపిస్తున్న దుస్థితి ఏర్పడింది కష్టం వచ్చింది అన్న అంటే నేనున్నాను అని వెంటనే స్పందించిన 1వ వార్డు కౌన్సిలర్ సత్యనారాయణ పురం 1వ వార్డు లో ఇ రోజు వచ్చిన భారీ గాలి దుమరానికి ఇంటి పై కప్పులు గోడలు రేకులు కూలి పోవడం జరిగింది వెంటనే స్పందించిన 1వ వార్డు కౌన్సిలర్ వార రవి యూత్ బృందాన్ని వెంటావేసుకొని వారిని పరామర్శించి మళ్ళీ తాత్కాలికంగా షెడ్ లు నిర్మించటం జరిగింది విరిగిన చెట్లను జేసీబీ తో క్లియర్ చేయటం జరిగింది. బాధితులు ఎవరు అధర్య పడవద్దు అని స్థానిక ఎంఎల్ఏ బానోత్ హరిప్రియ నాయక్ కి మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి 7లో...



# శాస్త్రీయ విద్యా బోధన వల్లే అభివృద్ధి

- ప్రకృతితో మమేకమైతేనే ప్రాథమిక విద్యకు విలువ
- మానవీయ విలువతో కూడిన తరానికి అందరం నడుం బిగించాలి
- నిన్నటి తరాన్ని ఆదరించే నైతికతను విద్యార్థులలో పెంపొందించాలి
- ఆత్మవిశ్వాసంతో బతికే విద్యను నేర్పడం మనందరి బాధ్యత
- 'టాక్ విత్ అట్లూరి'తో మధు విద్యాసంస్థల వ్యవస్థాపకులు మల్లెంపాటి వీరభద్రరావు



## టాక్ విత్ అట్లూరి

**ఖమ్మం, ఏప్రిల్ 23(మనం బ్యూరో) :**
శాస్త్రీయ విద్యా బోధన వల్లే అభివృద్ధి జరుగుతుందని, ప్రకృతితో మమేకమైతేనే ప్రాథమిక విద్యకు విలువ ఉంటుందని మధు విద్యాసంస్థల వ్యవస్థాపకులు, జనవిజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు మల్లెంపాటి వీరభద్రరావు పేర్కొన్నారు. మానవీయ విలువతో కూడిన తరానికి అందరం నడుం బిగించాలని పేర్కొన్నారు. నిన్నటి తరాన్ని ఆదరించే నైతికత విద్యార్థులలో పెంపొందించాలని, ఆత్మవిశ్వాసంతో బతికే విద్యను నేర్పడం మన బాధ్యత అని పేర్కొన్నారు. **టాక్ విత్ అట్లూరి** కార్యక్రమంలో భాగంగా విద్యా వ్యవస్థ నేడు ఎదుర్కొంటున్న సవాళ్లు, ప్రస్తుత పరిస్థితులు, ఆలోచనలు తదితర అంశాలపై ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

**అట్లూరి : మీరు పాఠశాల ప్రారంభించడానికి దోహదం చేసిన అంశాలేమిటి..?**

**వీరభద్రరావు :** స్వాతంత్రోద్యమ స్ఫూర్తి, ప్రధానంగా అభ్యుదయ భావజాలం బలంగా ఉన్న గ్రామంలో నేను జన్మించాను. పెద్దలు బోడేపూడి, ఇతరులు ఆ గ్రామంలో రాత్రి పాఠశాలలు నడిపినట్లు వినేవాళ్లం. అదే స్ఫూర్తితో చదువురాని పేదల కోసం రాత్రి పాఠశాలను మా అన్న గారు నర్సింహారావు, నేను, తమ్ముడు ప్రసాదరావు, ఆర్అండ్‌బి ఇఇగా రిటైర్డ్ అయిన జంగా చంద్రశేఖర్ ఇతర మిత్రులం కలిసి సెలవు దినాల్లో రాత్రి పాఠశాలను నడిపాం. నిరక్షరాస్యులైన వారు కొన్ని పదాలను పలుకుతున్నప్పుడు వారి కంటిలోని ఆనందం చెప్పనలవికానిది. మొదటి నుండి ప్రభుత్వ ఉద్యోగం కంటే ఏదో చేయాలనే తపన ఉండేది. నా పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తయిన తర్వాత ఆ స్ఫూర్తితో నేను పుట్టి పెరిగిన ఈ ప్రాంతంలో స్కూల్ ప్రారంభించాలనే ఆలోచన కలిగింది. వామపక్ష ఉద్యమంలో ప్రముఖంగా పని చేసిన మా బావ గారు సంక్రాంతి మధుసూదన్‌రావు, బాల్య స్నేహితుడు మల్లు రవి, తమ్ముడు ప్రసాదరావు సుదీర్ఘంగా చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నాం. నాకు కాబోయే స్నేహితురాలు మంజులకు కూడా ఈ విషయం తెలిపాను. ఆమె తన సమ్మతిని తెలిపింది. పెద్దలు బోడేపూడి గారికి ఈ విషయాన్ని తెలిపినప్పుడు మంచి నిర్ణయం, కాని ముళ్లబాట అన్నారు. అయినా అధిగమించాం.

**అట్లూరి : సుమారు ఐదు దశాబ్దాల విద్యావ్యవస్థ చరిత్రకు మీరు ప్రత్యక్ష సాక్షి. భాగస్వామి కూడా. కాలానుగుణంగా జరిగిన మార్పులపై మీ అభిప్రాయం?**

**వీరభద్రరావు :** కాలానుగుణంగా మార్పులు జరుగుతుండడం ప్రకృతి నియమం. కొన్ని విలువలతో కూడిన విద్య అవసరం ఉంది. అంటే గురు శిష్య బంధం ఆత్మీయ బంధంగా ఉండేది. ఉపాధ్యాయులు నిరంతరం పిల్లల శ్రేయస్సే ధ్యేయంగా ఉండేవారు. మార్పు ఎప్పుడూ అభ్యుదయం వైపే పయనిస్తుంది. కాని వ్యవస్థను కృత్రిమమైన కార్పొరేట్ వ్యవస్థ కమ్మి వేస్తున్నది. అంతా భ్రమాత్మకంగా ఉంది. అన్ని రంగాలు వాస్తవాల కంటే అవాస్తవాలనే వాస్తవంగా నమ్మే, భౌతిక పరిస్థితి నెలకొంది. దీని వల్ల విలువలతో కూడిన విద్యా సంస్థలు సహజంగానే ఒత్తిడికి గురవుతున్నాయి.

**అట్లూరి : మీ వారసత్వం చేతిలో ఈ రోజు పాఠశాల ఉంది. వారు ఎదుర్కొంటున్న సవాళ్లను వారు పరిష్కరిస్తున్న తీరును మీరు ఎలా విశ్లేషిస్తారు..?**

**వీరభద్రరావు :** మా లక్ష్యానికి అనుగుణంగా సంస్థను వ ఖ ం ద ం క ం తీసుకెళ్లేందుకు ఇంకొక తరం ముందుకు వచ్చింది. విద్యావ్యవస్థలో సాంకేతిక విషయాలలో వస్తున్న మార్పులకనుగుణంగా అకడమిక్‌గా, సాంకేతికపరంగా అవసరమైన మార్పులు చేస్తూ అప్డేట్ చేస్తున్నాడు. అకడమిక్‌గా చేసిన మార్పులకనుగుణంగా ఆయా రంగాలలో నైపుణ్యం గల సిబ్బందితో నిరంతరం శిక్షణ ఇస్తూ, స్వయంగా పర్యవేక్షణ చేస్తూ ముందుకు పోతున్నాడు. పాఠశాలలో రాష్ట్ర స్థాయి ఫలితాలు, బహుముఖ కార్యక్రమాలు, మౌలిక వనరులు అన్నీ ఉన్నా.... ఫీజులు ఎంతైనా దూర ప్రాంతాల్లో చదివితేనే, తమ స్థాయికి తగ్గట్టు ఉంటుందనే ఆలోచన తల్లిదండ్రుల్లో రావడం గ్రామీణ, చిన్న పట్టణ ప్రాంతాల్లోని విద్యాలయాలకు ఒక సవాలుగా మారింది. ఆర్థికంగా ఇతరత్రా శక్తిని మించినదైనా, ఏ విషయంలోనూ వెనుకంజ వేయకుండా సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నాడు.

**అట్లూరి : ప్రధానంగా ఉపాధ్యాయుల కొరత విద్యారంగాన్ని ప్రభావితం చేస్తోంది. దీనిని మీరు ఎలా అధిగమిస్తున్నారు?**

**వీరభద్రరావు :** ఉపాధ్యాయుల కొరత ఉందన్న మాట వాస్తవం. ఇంజనీరింగ్, సాఫ్ట్వేర్, ఇతర రంగాల్లో ఉద్యోగాన్వేషణ జరుగుతున్న నేపథ్యంలో బోధన వైపు రావడానికి అందరూ ఇష్టపడడం లేదు. పాఠశాలలో బోధనకు అవసరమైన సబ్జెక్టులు చదివే వారి సంఖ్య తగ్గుతోంది. మా వద్దకు ఉన్నంతలో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు వస్తున్నారు. మారుతున్న పరిస్థితుల కనుగుణంగా ఎడ్యువేట్, సిబిఎస్ఈ సిలబస్‌కు అనుగుణంగా నిరంతర శిక్షణ ఇస్తున్నాము. ప్రధానంగా జూనియర్ కళాశాలకు సబ్జెక్ట్ అధ్యాపకుల కొరత ఉంది. ఉపాధ్యాయుల కొరత ఉన్నప్పుడు నేనూ, ఆనాటి నుండి ఈనాటి వరకు నాకు చేదోడు వాదోడుగా ఉంటున్న తమ్ముడు ప్రసాదరావు ఆ లోటును కొంతవరకైనా పూడుస్తున్నాము.

**అట్లూరి : రేపటి భారతదేశ భవిష్యత్‌కు మీరు సూచించే విద్యావిధానం ఏమిటి..?**

**వీరభద్రరావు :** శాస్త్రీయ విద్యావిధానాన్ని సూచిస్తున్నాను. విద్య అంటే అనుకోని కష్టం వచ్చినప్పుడు దానిని అధిగమించే సామర్థ్యాన్ని ఇవ్వగలగడం, సమస్యలోనే పరిష్కారం ఉందనే అవగాహన, కార్యాకారణ సంబంధాన్ని అర్థం చేసుకోవడం, శాస్త్రీయ దృక్పథాన్ని అందించగలగడం, వాస్తవ చరిత్రను అందించడం, మానవీయ సంబంధాలను పెంపొందించే విద్యావిధానంతో మనం కలలు గన్న భావి భారతాన్ని నిర్మించవచ్చు.

**అట్లూరి : మధు విద్యాలయం ఎందరికో జీవనాడి అవడానికి మీరు అనుసరించిన రాజ్యాంగం ఏమిటి?**

**వీరభద్రరావు :** ప్రత్యేక రాజ్యాంగాన్ని అనుసరించానని చెప్పలేను. నేను పుట్టి పెరిగిన ప్రాంతంలో ఏదో చేయాలనే తపన, విద్యా విషయకంగా పెద్దగా అధ్యయనం లేకపోయినా నిర్ణయించుకున్న లక్ష్యం, దానికనుగుణంగా పట్టుదలతో పని చేయడం, పిల్లలను ప్రేమించగలగడం, వారి భవిష్యత్‌కు అవసరమైన మార్గదర్శకత్వాన్ని భౌతిక పరిస్థితులకనుగుణంగా ఇవ్వడం, నిరంతరం వారితో మమేకమై తెలిసింది తెలియజేయడం, చర్చించడం చేశాం. కేవలం చదువేగాక ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సామాజిక స్పృహను కల్పించే ప్రయత్నం చేశాం. తల్లిదండ్రులతో సజీవ సంబంధాలు, శ్రేయోభిలాషుల సూచనలు దోహదపడ్డాయి. నిరంతరం నేర్పడం, నేర్చుకోవడం, నేర్పడంలోని ఆనందం, ఉపాధ్యాయులు, సిబ్బందితో సజీవ సంబంధాలతో ఉండడం, మా లక్ష్యాలకు అనుగుణంగా వారూ పయనించడం మా విజయానికి కారణాలు.

**అట్లూరి : సాంకేతిక విధ్వంసం వల్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులపై పట్టు కోల్పోతున్నారనే వాదన మేధావుల్లో ఉంది. మీరేమంటారు..?**

**వీరభద్రరావు :** అది సాంకేతిక విప్లవమే. అది సాంకేతిక విధ్వంసంగా ఎందుకు మారిందనేది ఆలోచించాలి. సమస్త మానవాళి ప్రయోజనమే సైన్స్ లక్ష్యం. అయితే ఆ సైన్సును సామాజిక ప్రగతికి, మెరుగైన ఉత్పత్తికి, విద్య, వైద్యం, పర్యావరణ పరిరక్షణతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించుకోవాల్సి ఉంది. అది ఉత్పత్తి వనరులు ప్రజల చేతుల్లో ఉన్న సమాజాల్లోనే సాధ్యం. పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులపై పట్టు కోల్పోవడానికి ఆ సైన్స్ అండ్ టెక్నాలజీలను తమ స్వార్థ ప్రయోజనాలకు వాడుకోవడమే కారణం. పిల్లలు తెల్లకాగితం లాంటి వారు. మనం ఏ గీత గీస్తే ఆ గీతే వాస్తవమని నమ్ముతారు. శాస్త్రీయ దృక్పథాన్ని పెంచగలిగే అంశాలతో సాంకేతికతను ఉపయోగించుకోగలిగే పరిస్థితి ఉంటే జాతీయోద్యమ గాథలు, ఆనాటి త్యాగాలు, శాస్త్రజ్ఞుల జీవితాలు, సంఘసంస్కర్తల కృషి, గురు శిష్యుల సంబంధాలపై కార్యక్రమాల నిర్వహించడం వల్ల మార్పును ఆశించవచ్చు.

**అట్లూరి : నూతన విద్యావిధానంపై మీ ఆలోచన..?**

**వీరభద్రరావు :** పాలకుల ఉద్దేశాలు వేరే ఉన్నాయి. ఇది మనందరికీ అర్థమవుతున్న అంశమే. వారి అజెండా, వారి సంస్కృతిని ప్రవేశపెట్టే ప్రయత్నమే ఈ నూతన విద్యావిధానం. నూతన అంటే నా ఉద్దేశంలో అభివృద్ధికరంగా ఉండాలి. ఉపాధి కల్పనకు అనుకూలంగా ఉండాలి. మన రాజ్యాంగ విలువలను రక్షించేదిగా ఉండాలి. దీనికి భిన్నమైన రీతిలో అత్యంత వేగంగా, ఆత్రుతగా విద్యా విధానాన్నే మారుస్తున్నారు. 1 నుండి 5వ తరగతి వరకు మాతృభాషలోనే విద్యాబోధన జరపాలనడం సానుకూలమైన అంశంగా చూడొచ్చు. బాల్యంలోనే పిల్లల ఆలోచనలను, మత, కులపరంగా కుదింపచేసే సిలబస్‌ను ప్రవేశపెట్టడం వల్ల భావితరాలను నిర్మించడంలో సమస్యలు ఎదురవుతాయి. మానవతా విలువలు, విశ్వమాన సౌభ్రాతృత్వం, ప్రాపంచిక దృక్పథాలను పెంచగలిగే విద్యావిధానం అవసరం. సమాజంలో నేటి యువత ఉపాధి కల్పన, విలువలతో కూడిన విద్య లేక పక్కదారి పడుతుండడం చూస్తున్నాము. ఈ విధంగా కొనసాగితే సమాజంలో అరాచకం, అభద్రత చోటుచేసుకుంటోంది.

**అట్లూరి : మధు విద్యాలయం తరాల నిర్మాణంలో మేటి. రేపటి భవిష్యత్ తరాన్ని నిర్మించే క్రతువుకు మీ కార్యాచరణ ఏమిటి..?**

**వీరభద్రరావు :** మీరన్నట్లు తరాల నిర్మాణంలో సంతృప్తికరమైన కృషి చేసిన మాట వాస్తవం. భవిష్యత్ తరాన్ని నిర్మించే క్రతువుకు మా కృషితో పాటు సమాజపు భౌతిక పరిస్థితులు కూడా అనుకూలంగా ఉండాల్సిన అవసరం ఉంది. పాఠ్యాంశాల్లో ఉన్న అంశాలకు, ప్రస్తుత పరిస్థితులు జోడించి చెప్పడం ఒక పద్ధతి. పాఠ్యాంశాలు అశాస్త్రీయంగా మారుతున్న పరిస్థితుల్లో వివిధ ప్రత్యామ్నాయ కార్యక్రమాల ద్వారా కొంత ప్రయత్నం చేయవచ్చు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారం ప్రధానం.



## ఖమ్మంలో జరుగు రేవంత్‌రెడ్డి పర్యటన జయప్రదం చేయాలి

**– రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవిరెడ్డి**



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని ఎన్నికల్లో అసత్య వాగ్దానాలు చేసి నిరుద్యోగుల ను మోసం చేశారని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవిరెడ్డి అన్నారు. ఒక ప్రకటనలో తెలిపారు. ప్రశ్నాపత్రాల లీకేజీ లో కేసీఆర్ కుటుంబ సభ్యులకు సంబంధం ఉందని ఆమె ఆరోపించారు. లక్షల రూపాయలు ఖర్చుపెట్టి పరీక్షలకు సిద్ధమైన నిరుద్యోగులకు ప్రశ్నాపత్రాలు లీక్ అయిన కారణంగా నష్టపరిహారము మూడు లక్షల రూపాయలు చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత సత్వర న్యాయం కోసం చేస్తున్నటువంటి కృషి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల్సిందిగా ఈ నెల 24వ తేదీన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఖమ్మంలో జరిగే నిరుద్యోగ సమస్యపై జరిగే కార్యక్రమానికి హాజరవుతున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్ల రేణుకలింగయ్య భూక్యా వీరన్న, ఎస్‌డి మదర్ రేఖ ముత్తయ్య, పట్ల ప్రభాకర్, బండారుపల్లి శ్రీనివాస్ కూసుమంచి మండల ఉపాధ్యక్షులు ఆలేటి రాంబాబు, కనకం మైసయ్య ఊళ్ళోజు తిరుమలేష్ కుక్కల హన్మంతారావు ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నీరుడు లాజరస్ కొరివి వెంకటరత్నం తదితరులు తెలిపారు.

## నిరుద్యోగ ర్యాలీకి తరలి రండి

**– కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇజ్రాయిల్**

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో పేపర్ లీకేజీతో విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆటలాడు కుంటున్నాయని, ఆ పేపర్ లీకేజీకి సంబంధించిన నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయిల్ తెలిపారు.. తిరుమలాయపాలెం మండల పాతర్లపాడు గ్రామంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షులు భాజా సత్యనారాయణ ఇంట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇజ్రాయిల్ మాట్లాడుతూ లక్షల్లో ఉద్యోగాలు ఇస్తామని, నిరుద్యోగులందరికి ఉద్యోగం వస్తుందని, ఉద్యోగం రాని వారికి రూ.3016 నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటించారని, ప్రచార ఆరాటమే తప్ప ఇప్పటి వరకు ఒక్క ఉద్యోగం ఇచ్చింది లేదన్నారు. నిరుద్యోగుల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని, ఈ నెల 24న నిరుద్యోగర్యాలీ నిర్వహిస్తోందని, దీనిని జయప్రదం చేయాలని కోరారు. .ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షులు భాజ సత్యనారాయణ గారు, భాజ మల్లయ్య, అంకటి వెంకటేశ్వర్లు, నేలమరి రాములు,భాస్కర్, అచ్చ సోమయ్య,చంద్రయ్య, బాబు,కృష్ణ, విష్ణుమూర్తి, శ్రీనివాస్,మారుతి రాంబాబు, దొంతగాని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## సాయిబాబా ఆలయంలో బిఆర్ఎస్ నాయకులు పూజలు

**కారేపల్లి, ఏప్రిల్ 23 (మనం న్యూస్)** :కారేపల్లిలోని సాయిబాబా ఆలయంలో ఆదివారం మండల బిఆర్ఎస్ శ్రేణుల ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరుగుతున్న వార్షికోత్సవాలలో భాగంగా జరిగిన లక్షపుష్పార్చనలో పాల్గొని పూజలు చేశారు. అందరూ సుఖసంతోషాలతో ఉండాలని, మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్, మరోసారి ఎమ్మెల్యేగా రాములు నాయక్ గెలవాలని పూజలు చేసినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, నాయకులు తోటకూరి పిచ్చయ్య, బన్సీలాల్, తొగరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## సీరియల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మహిళామణులు

**మధిర, ఏప్రిల్ 23 (మనం న్యూస్):** ప్రస్తుత ఉన్నరోజుల్లో మహిళా మణులకు ఎంతో వినోదాన్ని అందిస్తున్న ధారావాహిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం మధిర శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో 'రాధకు నీవే రా ప్రాణం' సీరియల్ ప్రారంభోత్సవమునకు మధిర ప్రాంతం నుంచి మహిళా మణులు గా విచ్చేశారు. సీరియల్ పై తమ అభిప్రాయాలను జీ టీవీ వారి తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని మహిళా మణులు అన్నారు.



# నిరుద్యోగ నిరసన ర్యాలీ, సభను విజయవంతం చేయాలని కోరుతూ భారీ బైక్ ర్యాలీ



**మధిర, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** మధిర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ ఆధ్వర్యంలో ఖమ్మం 24 సోమవారం సాయంత్రం6.గంటకు జరిగే నిరుద్యోగ నిరసన ర్యాలీ మరియు భహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ పెద్ద ఎత్తున బైక్ ర్యలీ ని మధిర పట్టణం లో చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మధిర అసెంబ్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గత తొమ్మిది సంవత్సరాలుగా దాదాపు 30 లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగ నోటిఫికేషన్ ఎదురుచూస్తున్న తరుణంలో టీఎస్పీఎస్సీ ద్వారా కొన్ని పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి పరీక్షలు నిర్వహించి ఆ పేపర్లను రాష్ట్ర ప్రభుత్వమే లక్షల లక్షలకు అమ్ముకొని నిరుద్యోగుల యొక్క ఆర్థిక మూలాల మీదనే కాకుండా వారి ఆత్మస్థైర్యాల మీద కూడా దెబ్బ కొట్టడం జరిగిందన్నారు. దీనిని నిరసిస్తూ నిరుద్యోగ అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరుతూ ఖమ్మంలో జరిగే నిరుద్యోగ నిరసన ర్యాలీ చేపడుతున్నట్లు తెలిపారు. మధిర మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మిర్యాల వెంకటరమణ గుప్తా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు, మధిర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ మాట్లాడుతూ ఖమ్మంలో జరిగే సభకు వేలాదిమందిగా నిరుద్యోగులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు ,పారుపల్లి విజయ్, సైదులపురం సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు, సేవాదళ్ అధ్యక్షులు ఆదూరి శ్రీనివాసరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బాణావత్ రమణా నాయక్, యూత్ ,కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి ,చెరుకూరి సురేష్, మహేష్, డి కృష్ణ ,అద్దంకి వెంకటరత్నం ,మంద స్వామి ,మాటూరు వెంకట్ సాయి కృష్ణ ,కత్తి పుల్లారావు, పోచేపల్లి సురేష్, పోచేపల్లి గోపి, పగిడిపల్లి కృష్ణా రావు గద్దల రాజా, సర్వేశ్ మురళికృష్ణ ,షేక్ బాజీ రాజేంద్ర, ఓట్ల రాంబాబు, బండారు నరసింహారావు, అంబర్పేట రామారావు, జమీల్ భాష ,కోట నాగరాజు చక్రి, ఆదిమూలపు శ్రీనివాస్ మాగం ప్రసాద్ ,సజ్జ ప్రసాద్ రామారావు హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కలం యోధుడిని మరిచిన ప్రజాప్రతినిధులు

**– నిత్యం వార్తలు రాయించుకునే ఎమ్మెల్యే ఎక్కడ..?**

**– ఘటనలో ఉన్న ఎంపి ఎక్కడంటూ సర్వత్రా చర్చ**



**కారేపల్లి, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** నేడు సామాన్య ప్రజలు సమాచారం తెలుసుకోవాలంటే ప్రతినిత్యం ఇంట్లో కూర్చొని యావత్ ప్రపంచంలో ఎం జరిగిందో తెలుసుకుంటు ఉంటారు. అలా సమాచారాన్ని నిరంతరం సేకరించడం వెనుక ఒక విలేఖరి పడే కష్టం మాత్రం ఎవరికీ కనిపించదు. ఒక ప్రజాప్రతినిధి, అధికార పార్టీ నాయకులు, ప్రతిపక్ష పార్టీ నాయకులు ఇలా ఎవరైనా సరే తాము మాట్లాడేది, విమర్శం ప్రతి అంశం మీడియా సాక్షిగానే ప్రజలకు చేరేది. అటువంటి కలం యోధుడికి కష్టం వస్తే నిత్యం వార్తలు రాయించుకునే వారు సైతం ఆ పక్కగా చూడకపోవడం అత్యంత బాధకరమైన విషయం. మండల పరిధిలోని చీమలపాడు గ్రామంలో ఇటీవల జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో వార్త కవరేజ్ కోస వెళ్ళిన విలేఖరి తేళ్ళ శ్రీనివాస్‌రావును పట్టించుకున్న నాథుడే కరువైయ్యారు. ఘటనను సద్దుపరిచిన తరువాత జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మదుసూధన్ గాయపడ్డ ప్రతి ఒక్కరికి అండగా ఉంటాం అనే మాటను నిలబెట్టుకుంటూ గేట్ కారేపల్లిలోని విలేఖరి తేళ్ళ శ్రీనివాస్‌రావు నివాసానికి వచ్చి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి నేనున్నాను అనే భరోసా కల్పించారు. దీంతో పాటుగా మండల పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ మంరికొంత మంది మండల నాయకులు పరామర్శించారు. నిత్యం పుంకానుపుంకాలుగా వార్తలు రాయించుకునే వైరా శాసన సభ్యులు లావుడ్యా రాములు నాయక్ మాత్రం ఇప్పటి వరకు గాయపడిన శ్రీనివాస్‌రావు ఇంటివైపు కన్నెత్తైనా చూడని పరిస్థితి నెలకొంది. దీంతో పాటుగా ఘటన జరిగిన సమయంలో కార్యక్రమంలో ఎమ్మెల్యే రాములు నాయక్‌తో పాటు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు సైతం ఉన్నారు. ప్రెస్‌మీట్‌లు పెట్టి ఉపన్యాసాలు ఇచ్చారు సరే గాని ఇప్పటి వరకు గాయపడిన విలేఖరిని ఇరువురు పరామర్శించిన దాఖలాలు లేవు. నష్ట పరిహారం మాట ఎలా ఉన్నా కనీసం నిత్యం తమ కోసం వార్తలు రాసే విలేఖరి గాయపడిన సందర్భంలో సైతం పరామర్శించి మనోధైర్యం కల్పించడానికి తీరికలేని నాయకులకు ప్రజాసమస్యలు పరిష్కరించే తీరిక ఉంటుందా అని మండల ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

## 6 నెలలుగా డాక్టర్ జిఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో 260 మంది టి.బి. పేషెంట్లకు న్యూట్రిషియన్ కిట్లు అందజేత

**– డాక్టర్ గడలకు కృతజ్ఞతలు తెలిపిన పేషెంట్లు**




**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 23 (మనం ప్రతినిధి) :** డాక్టర్ జిఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్, హెల్త్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు గడల టి.బి.పేషెంట్ ల జీవితాలలో సంతోషం నింపాలని, వారు సమాజంలో గౌరవంగా తిరగాలని, గొప్ప మనస్సుతో కొత్తగూడెం నియోజకవర్గంలోని 260 మంది టి.బి.పేషెంట్ లకు గత ఆరు నెలలుగా న్యూట్రిషియన్ కిట్లను ( 30–ట్రే ఎగ్స్, నెయ్యి, బియ్యం, పప్పు) అందిస్తున్నారు. అందులో భాగంగా 6వ నెలకు చెందిన కిట్లను ఆదివారం శ్రీనగర్ కాలనీ 3వ లైన్, జనహిత ప్రాంగణంలో టి బి పేషెంట్ లకు అందజేసారు.ఈ సందర్భంగా టి.బి.పేషెంట్లు మాట్లాడుతూ, డైరెక్టర్ గారు 10 కాలాల పాటు చల్లగా ఉండాలని దీవించారు. తమకు న్యూట్రిషియన్ కిట్లు అందించి తమ జీవితాలలో వెలుగులు నింపిన డాక్టర్ గడకు జీవితాంతం ఋణపడి ఉంటామని వారి సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో టి.బి.జిల్లా ప్రోగ్రామింగ్ ఆఫీసర్ జి శ్రీనివాసరావు, ట్రస్ట్ మేనేజర్ చంద్రగిరి అంజి, ట్రస్ట్ కో ఆర్డినేటర్ మోదుగు జోగారావు, గడల నరసింహారావు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ మధు.....ది లీడర్

**– చీమలపాడు ఘటనలో బాధితులకు అండగా**

**– ప్రతిపక్షాలకు తావులేకుండా– మూడురోజులలోనే సమస్యకు ముగింపు**

**– త్వరలో బాధితులకు రానున్న ప్రభుత్వ నష్టపరిహారం..!**



**కారేపల్లి, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** తెల్ల దుస్తులు, ఖరీదైన కారు, ఉకదంపుడు ఉపన్యాసం ఇవి నేటి రాజకీయనాయకుడికి సాధారణంగా ఉండే లక్షణాలు, ఎన్నికలు వచ్చినప్పుడో, అధిష్టానం మెప్పుకోసం పనిచేసే నైజం. ఇధి నేటి సగటు రాజకీయ నాయకుడి పరిస్థితి. ఇందుకు పూర్తి భిన్నంగా ఉంది ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూధన్ విధానం, నడవడిక, నడత. మండల పరిధిలోని చీమలపాడు గ్రామంలో బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో జరిగిన అనుకోని ప్రమాదంలో పార్టీ కార్యకర్తలు, పత్రికా విలేఖరి, పోలీస్, ప్రజలు ఇలా బాధితులు మిగిలారు. ఘటనకు సంబంధం లేకపోయినా పార్టీ అధ్యక్షుడిగా బాధితుల భాధలను తన బాధలుగా బావించి నష్టపోయిన వారికి అండగా నిలిచారు జిల్లా అధ్యక్షుడు. ఘటన జరిగిన విషయం సత్తుపల్లి నియోజకవర్గంలోని పెనుబల్లిలో బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతుండగా జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్‌కు తెలిసింది. ప్రసంగం ముగించిన తరువాత స్ధానిక శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య దృష్టికి తీసుకుని వెళ్ళి వేదికపైనే భాధితులకు సంఘీబావం ప్రకటించారు. హుటాహుటిన జిల్లా కేంద్రానికి చేరుకుని విలేఖరుల సమావేశం నిర్వహించి ప్రతిపక్షాల రాజకీయాలకు అవకాశం లేకుండా బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. భాధితులంతా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న తరువాత ప్రత్యేకంగా జిల్లా వైద్యాధికారితో మాట్లాడి చికిత్స అందించే విధంగా ఆదేశాలు జారీ చేశారు. మెరుగైన వైద్యం కోసం హైద్రాబాద్ నిమ్స్‌కు తరలించే క్రమంలో హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాస్‌రావు, నిమ్స్ డైరెక్టర్‌తో మాట్లాడి వసతులు సిద్దంగా ఉంచారు. ఇద్దరు మృతి చెందారు అనే విషయం తెలియగానే ముఖ్యమంత్రి కార్యాలయానికి సమాచారం అందచేసి వెంటనే నష్టపరిహారాన్ని ప్రకటించే విధంగా కృషి చేశారు. చీమలపాడులో ఇరువురి మృతదేహాలు అంత్యక్రియలకు వచ్చిన తరుణంలో ప్రతిపక్షాలు ధర్నాకు దిగిన నేపధ్యంలో బాధితులకు అందచేస్తానన్న నష్టపరిహారాన్ని జిల్లా కలెక్టర్‌కు ఉత్తర్వులు అందేలా చేసి ధర్నా చేస్తున్న ప్రాంతానికి జాయింట్ కలెక్టర్ మధుసూధన్, ఆర్డీవో ఎంవీ రవీంద్రనాధ్‌లను పంపించి బాధితులకు హామీ ఇప్పించారు. అంతటితో తన పని అయిపోయిందని ఆగకుండా ఘటన జరిగిన రోజు ఇచ్చిన మాట ప్రకారం మరుసటి రోజు ఉదయం వైరా శాసన సభ్యులు లావుడ్యా రాములు నాయక్‌ను తీసుకుని మృతుల కుటుంబాల ఇళ్ళకు వెళ్ళి కుటుంభ సభ్యులతొ మాట్లాడి తాము అండగా ఉంటామని మనోధైర్యాన్ని కల్పించారు. ప్రతిపక్షాలు రాజకీయం చేద్దాం అని చూసినా, మృతులు, క్షతగాత్రుల ఇళ్ళకు స్వయంగా వెళ్ళి పరామర్శించడంతొ ప్రతిపక్షాలకు తావు లేకుండా పోయింది. గేట్ కారేపల్లి విలేఖరి తేళ్ళ శ్రీనివాస్‌రావు ఇంటి వద్ద చికిత్స తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకుని గేట్‌కారేపల్లికి వచ్చిపరామర్శించి ధైర్యంచెప్పారు. నాయకుడు సమర్ధుడైతే ప్రజల సమస్యలు తీరుతాయి అనడాని నిదర్శనంగా తాతా మధు కనిపిస్తున్నారు. అసలే ఎన్నికల కాలం, ఖమ్మం జిల్లాలొ బిఆర్ఎస్ బహిష్కృత నేత పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఒక వైపు, ప్రతిపక్షాలు ఒక వైపు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిన ఘటనతొ బిఆర్ఎస్‌ను అప్రతిష్టపాలు చేసేందుకు యత్నించినా ఎత్తులకు పై ఎత్తులు వేసి, ఇచ్చిన మాట ప్రకారం బాధితులకు అండగా నిలిచి ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వకుండా బిఆర్ఎస్ కీర్తి తగ్గకుండా పనిచేసిన గ్రేట్ లీడర్‌గా జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ నిలాచారు అనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. ఇది ఇలాగే కొసాగితే ఈ సారి ఖమ్మం జిల్లా గులాభిని అక్కున చేర్చుకుంటుందని పలువురు ఆశాబావం వ్యక్తం చేస్తున్నారు.

## బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎంపీపీ



**తల్లాడ, ఏప్రిల్ 23 (మనం న్యూస్):** తల్లాడ మండలంలో అన్నారుగూడెం గ్రామం నుండి గోపాలపేట వెళ్లే రహదారిలో పీతురువాగు వద్ద బ్రిడ్జి నిర్మాణానికి తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ఆదివారం శంకుస్థాపన చేయడం జరిగింది. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సహకారంతో 7.30 లక్షలతో మంజూరైన ఈ బ్రిడ్జి నిర్మాణానికి ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు కొబ్బరికాయ కొట్టి భూమి పూజచేశారు అన్నారుగూడెం నుండి గోపాలపేట వెళ్లే రహదారిలో సుంకరయ్య బిక్షమయ్య పొలం వద్ద శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతుల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతుంటే ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి ఈ నిధులు మంజూరు చేశారని తెలిపారు రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొమ్మినేని శ్రీనివాసరావు , మారేళ్ళ దేవేందర్ , నున్నా చిన్న తిరుమలయ్య , దొబ్బల బుజ్జి, సుంకర వెంకటప్పయ్య , తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు



**తల్లాడ, ఏప్రిల్ 23 (మనం న్యూస్):** తల్లాడ మండల పరిధిలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు అన్నారుగూడెం గ్రామానికి చెందిన శిలారు పాష ఇంటి వద్ద రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు అన్నారుగూడెం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోవెల కృష్ణయ్య సీనియర్ జర్నలిస్ట్ తాళ్లూరి దర్గయ్య టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు తుమ్మలపల్లి వెంకటయ్య రాగం కృష్ణారావు తాళ్లూరి సాంబశివరావు తాళ్లూరి బుల్లి రాములు పావురాల కిష్టయ్య ఇశ్నేపల్లి పిచ్చయ్య గ్రామానికి చెందిన పెద్దలు హాజరయ్యారు.

# ఆదివాసీ గిరిజన తండాల సమగ్రాభివృద్ధికి నిధులు మంజూరు

**– ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధుల నుంచి వైరా నియోజకవర్గానికు రోడ్లు మంజూరు చేసిన ప్రభుత్వం**









**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 23 (మనం ప్రతినిధి) :** జూలూరు పాడు మండలం పాపకొల్లు నుంచి ఏన్కూర్ మండలం బురదరాఘవపురం వరకు 13 కిలోమీటర్ల బిటి రోడ్డు నిర్మాణానికి ఎస్‌టిఎస్‌డిఎఫ్ కింద ప్రభుత్వం రూ.9.75 కోట్లు నిధులు మంజూరు చేసింది. జూలూరుపాడు మండల పరిధిలోని కాకర్ల లో సి. సి. రోడ్డు నిర్మాణానికి రూ.42 లక్షలు మంజూరు చేసిందని అధికార యంత్రాంగం తెలిపింది. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు ప్రత్యేక శ్రద్ద చూపుతున్నారని, కొత్తగా మంజూరు చేసిన పనులకు ప్రభుత్వా అధికారిక ఉత్తర్వులు జారీచేసింది. అనుమంతించబడిన బిటి రోడ్ల పనుల పర్యవేక్షణ పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ ఆధ్వర్యంలో జరుగుతుందని, ఎస్టీ అభివృద్ధి నిధులతో మంజూరైన బిటి , సి సి రోడ్ల పనులను వెంటనే ప్రారంభించేందుకు పంచాయతీ రాజ్ విభాగం సన్నద్ధంగా ఉందని తెలిపింది. స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి అధికారులు రోడ్ల నిర్మాణ పనుల సర్వేలను నిర్వహిస్తున్నారని, ఎస్టీ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండలం పాపకొల్లు నుంచి ఏన్కూర్ మండలం బురధరాఘువాపురం వరకు రూ.9.75 కోట్ల అంచనాతో ప్రభుత్వం మంజూరు చేసిన 13 కిలోమీటర్ల బిటి రోడ్ల పనులు చేపట్టుటకు సర్పంచ్ ల సమక్షంలో పంచాయతీ రాజ్ విభాగం అధికారులు సర్వే కసరత్తు చేస్తున్నారని, ప్రభుత్వం నిర్దేశించిన 6 నెలలలో పనులు పూర్తి చేయనున్నట్లు, వాగులు, వంకలు పైన నిర్మించే పనులు మార్కింగ్ చేస్తున్నారని, మొత్తం 13 కిలోమీర్లు లో 10.80 కిలోమీటర్లు పొలాలు, గిరిజన గ్రామాలు మధ్య ఉందని తెలిపింది. మిగిలిన ఏరియా అటవీ ప్రాంతంలో వుంది. కనెక్టివిటీ లేని ఎస్టీ ఆవాసాలకు కనెక్టివిటీలోకి తెచ్చేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవడం పట్ల సర్వత్రా గిరిజనులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ బిటి రోడ్లు అందుబాటులోకి వస్తే గిరిజనులకు రవాణా సౌకర్యాలు మెరుగై విద్యా, వైద్య, నిత్యావసర వస్తువులు తదితర అనేక సౌలభ్యాలు కలిగి ఎన్నో రకాలుగా ప్రయోజనాలు పొందేందుకు వీలుపడుతుందని, గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో దశాబ్ధాలుగా జనజీవన స్రవంతికి దూరంగా ఉన్న వేలాది తండాలు, గూడేలు అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న పథకాలతో స్వయంపాలన, సాధికారతలతో గ్రామాలు అభివృద్ధి పథంలోకి వస్తున్నాయని, మన ప్రభుత్వం– మన పాలనకు చిహ్నంగా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు కలిసి పనులను వేగంగా పూర్తి చేయుటకు కార్యాచరణ రూపొందించినట్లు అధికారులు తెలిపారు. బిటి రోడ్ల నిర్మాణంతో గిరిజనుల గ్రామాలకు బాటలు వేసిన ఘనత సీఎం కేసీఆర్ ప్రభుత్వానిదేనని మారుమూల వాగులు వంకలు అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసీ గిరిజన గ్రామాలు ప్రజలకు ఈ బిటి రోడ్ల నిర్మాణంతో రవాణా సదుపాయం పెంపొందుతుంది. ఎస్ టి ఎఫ్ నిధులతో ఆదివాసీ గిరిజనుల దీర్ఘకాల సమస్య పరిష్కారం అవుతున్నదని, అలాగే కాకర్ల పిఆర్ రోడ్డు నుంచి రూ.42 లక్షల వ్యయంతో వేయనున్న సి సి రోడ్డు పనులను కూడా త్వరలోనే చేపట్టనున్నారు. ఈ నిర్మాణ పనులను రెగ్యులర్ గా మానిటరింగ్ చేయనున్నట్లు పిఆర్ ఇఇ కె. సుధాకర్, డిఇఇ వి సత్యనారాయణ ఈ సందర్భంగా తెలిపారు.

# విద్యలో మూఢత్వాన్ని ప్రతిఘటించాలి

## – సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు




**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 23 (మనం ప్రతినిధి) :** విజ్ఞాన శాస్త్రాలపై దాడిలో భాగమే డార్విన్ సిద్ధాంతాన్ని ఎన్ సి ఇ అర్ టి సిలబస్ నుండి కేంద్ర బిజెపి ప్రభుత్వం తొలగించిందని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు పేర్కొన్నారు. భారతదేశాన్ని బిజెపి మూఢత్వంలోకి నెట్టి వేస్తుందని, విద్యారంగంలో మూఢత్వాన్ని ప్రతిఘటించాలని, దేశాన్ని అభివృద్ధి పదంలో శాస్త్ర విజ్ఞానం వైపు నడిపించవలసిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ దేశ ప్రజల చరిత్రను, స్వతంత్ర పోరాటాలను, కార్మిక ఉద్యమ చరిత్రను కేంద్ర ప్రభుత్వం తొలగించడం సరైంది కాదనీ మధు విమర్శించాడు. దేశం కోసం ,ప్రజల కోసం పోరాడిన చరిత్ర లేని బిజెపి, ఆర్ఎస్ఎస్ చరిత్రలోనే వాస్తవాలను చెరిపి వేయడం ద్వారా తన సొంత చరిత్రను ప్రచారం చేసుకుంటూ ఉందని విమర్శించారు. ప్రజల పోరాటాలు, ప్రజల జీవన విధానం భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతీయ చరిత్రను రక్షించుకోవాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఉందని మధు అన్నారు. కార్మిక హక్కుల పైన రాజ్యాంగం పైన బిజెపి ఆర్ఎస్ఎస్ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దాడికి వ్యతిరేకంగా మే ఒకటి మేడే నుండి మే 30 సి ఐ టి యు ఆవిర్భావ దినోత్సవం వరకు ప్రచార కార్యక్రమాలను చేస్తున్నట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ జే రమేష్ తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కోశాధికారి జి. పద్మ ,జిల్లా ఆఫీస్ బెరర్లు గద్దల శ్రీను, డి వీరన్న, ఈసం వెంకటమ్మ ,కే.సత్య, సూరం ఐలయ్య, నాయకులు ఎస్ ఏ నభి, భూక్యా రమేష్, మొగిలి నరసింహారావు, చిలకమ్మ, అరుణ, సుశీల, దుర్గమ్మ, తిరుపతి, ఝాన్సీ, భాష, కృష్ణ, నిమ్మలమధు, తదితరులు పాల్గొన్నారు.

# నిత్య నూతన మార్గదర్శకుడు లెనిన్

## –సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 23 (మనం ప్రతినిధి) :** స్థానిక సీఐటీయూ కార్యాలయంలో 153 వ లెనిన్ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ మాట్లాడుతూ, ఇప్పటి వరకు జరిగిన చరిత్రను మార్చింది, భవిష్యత్తులో మార్చేది వర్గ పోరాటాలే నని, ప్రస్తుత బీజేపీ పాలనా దుష్ఫలితాలు వర్గ పోరాటాలకు కొత్త అవకాశాలను సృష్టిస్తున్నాయని అన్నారు. వర్గ పోరాటాలను ముందుకు తీసుకవెళ్లే క్రమంలో కమ్యూనిస్టులు ఎలా పని చేయాలో లెనిన్ బోధించాడనీ గుర్తు చేశారు. లెనిన్ రచనలు చదవాలని పిలుపునిచ్చారు. దళితులను, మహిళలను సనాతన సంప్రదాయాల పేరుతో సామాజికంగా అణచివేస్తున్న శక్తులకు వ్యతిరేకంగా పెద్దఎతున కృషి చేయాల్సిన అవసరముందన్నారు. అనేక శక్తులు ఈ కృషిలో భాగస్వాములు కావాలనీ అలాంటివారికి వేదికలు కల్పించడం, వారి భావాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకవెళ్లడం కమ్యూనిస్టుల కర్తవ్యం. అదే లెనిన్కు మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు .ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కత్తి నరసింహారావు, సైదులు, గిరిబాబు, శ్రీకాంత్, పాషా, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంటకు నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలి

## – డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు



**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 23 (మనం న్యూస్):** పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగుంటలో ప్రమాదవశాత్తు నిప్పంటుకొని దగ్ధమైన మొక్కజొన్న పంటకు ప్రభుత్వ అధికారులు సర్వే చేసి,నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.నిన్న ఎర్రగుంటలో దగ్ధమైన పంటను ఆదివారం కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు గారి ఆదేశాలతో ఎమ్మార్వో రంగా ప్రసాద్,విద్యుత్ ఏ.ఇ. మదుబాబు, వ్యవసాయ శాఖ ఏ ఏ ఓ భాను లతో కలిసి కొత్వాల పరిశీలించారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ సుమారు 50 ఎకరాల్లో రైతులు పండించిన పంట దగ్ధమైందని సుమారు 25 లక్షల రూ:లు పైగా నష్టం వాటిల్లిందని అన్నారు. చేతికందిన పంట కాలిపోవడంతో రైతులు బెంబేలెత్తి పోయారన్నారు.ఎమ్మెల్యే వనమా ఆదేశాలతో స్పందించిన ప్రభుత్వ అధికారులు యుద్ధ ప్రాతిపదికన నష్టం అంచనా వేసి ఉన్నతాధికారులకు, ప్రభుత్వానికి నివేదిక పంపించాలని కొత్వాల అన్నారు.విద్యుత్ అధికారులు వెంటనే విద్యుత్ మరమ్మతులు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సోయం బిక్షమయ్య,లైన్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, రైతులు ఎర్రగుంట సాంబశివరావు, నాగభూషణం, మండల సత్యనారాయణ, మేకా శ్రీనివాస్,రత్నాజీ,బాధిత రైతులు, బిఆర్ ఏస్ నాయకులు నవభారత్ ఆనంద్, మాలోత్ కోటి,సంజయ్ నగర్ కమలాకర్, వివిధ పార్టీలకు చెందిన నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

# ముగిసిన చినరాజుల కొలుపు



**ములకలపల్లి, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** ములకలపల్లి మండలం తిమ్మంపేట పంచాయతీ లోని రాజీవనగర్, పుట్టతోగు గ్రామాల ఆదివాసీ గిరిజనులు వందల ఏళ్ల నుండీ అనాదిగా అత్యంత నమ్మకంతో కొలుస్తూ ప్రతి రెండేళ్లకొకసారి నిర్వహించే చినరాజుల కొలుపు గత ఐదు రోజులుగా వైభవంగా జరిగి ఆదివారంతో ముగిసింది.ప్రధానంగా తుర్రం వంశం వారి పూర్వీకుల నుండి అనేక ఏళ్లుగా ఈ జాతర నిర్వహిస్తూ వస్తున్నారు.ఐదు రోజుల పాటు జరిగిన ఈ కొలుపు కన్నుల పండువగా సాగింది.చిన రాజుల ఊరేగింపు ,అడవి నుండి సరువులు తేవడం,సరువుల ఊరేగింపు ఆఖరి రోజు అగ్ని గుండం తొక్కడం లాంటి ప్రధాన ఘట్టాలు ఆకర్షణగా నిలుస్తాయి.ఆఖరి రోజైన ఆదివారం అన్నదానం ఏర్పాటు చేశారు. ఇరుగ్రామాల గ్రామ పెద్దలు,అయ్యగార్లు, యువకులు ,గ్రామ ప్రజలు పాల్గొని కొలుపుని విజయవంతంగా నిర్వహించారు

# మధిరలో ఎర్రజెండా ఎగరేద్దాం : పోతినేని సుదర్శన్

## – ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం: మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ పాలడుగు భాస్కర్





**మధిర, ఏప్రిల్ 23 (మనం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన కార్మిక చట్టాలను తక్షణమే విరమించుకోవాలని, ప్రభుత్వ సంస్థలు ప్రైవేటీకరణం కాకుండా కాపాడాలని, నిత్యం ప్రజా సమస్యలు తెలుసుకొని ప్రజల్లో ఉండి సీపీఎం పార్టీ పోరాడుతుందని,రాబోయే ఎన్నికల్లో మధిర నియోజకవర్గంలో సిపిఎం పార్టీ పోటీ చేస్తుందని ఎర్రజెండా ఎగురుతుందని, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. ఆదివారం మధిర పట్టణంలోని బోడెపుడి భవన్ నందు పట్టణ కార్యదర్శి మండవ ఫణీంద్ర కుమారి అధ్యక్షతన జరిగిన జరిగిన జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ పాలడుగు భాస్కర్, ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. దేశంలో రాష్ట్రంలో ఉన్న రాజకీయ పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు, కేంద్ర ప్రభుత్వం మతతత్వ రాజకీయాలను ప్రోత్సహిస్తుందని, హిందూ ముస్లిం మధ్య మతతత్వపు శత్రుత్వాన్ని పెంచి పోషిస్తుందని ఇలాంటి కేంద్ర ప్రభుత్వాన్ని అరికట్ట పోతే దేశ ప్రజలు ఇబ్బందులు పాలవుతారని,వచ్చే ఎన్నికల్లో బిజెపిని గద్దె దించాలని అన్నారు. అనంతరం మధిర నియోజకవర్గ ఇన్చార్జిగా పాలడుగు భాస్కర్ ను రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పరిచయం చేశారు.ఈ సందర్భంగా మధిర నియోజకవర్గ ఇన్చార్జి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ ఇకపై మధిరలో నివాసం ఉంటూ మధిర నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలపై పోరాడుతోమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు,పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుచింతలచెరువు కోటేశ్వరరావు రావు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు, మండల కార్యదర్శి మంద సైదులు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్, ఎస్ఎఫ్ఐ జిల్లా సెక్రెటరీ వడ్రానపు.మదు, పడకండి మురళి, తేలప్రోలు రాధాకృష్ణ,విలన్, పార్టీ మండల పట్టణ కమిటీ సభ్యులు పార్టీ సభ్యులు సానుభూతిపరులు , పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# న్యాయం అడిగితే జైల్లో పెడతారా ?

## – టీపీసీసీ కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు



**దమ్మపేట, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** దమ్మపేట మండల కేంద్రంలో ఆక్రమంగా మట్టి తోలకాలు జరుగుతూ ఉన్నాయి, ఈ క్రమంలో పోసి నాగరాజు అనే వ్యక్తి ట్రాక్టర్ యాక్సిడెంట్లో మృతి చెందగా బాధితులకు న్యాయం చెయాలిని ధర్నా చేస్తున్న అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు అరెస్ట్ చేశారు.. తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి తొలకలు జరుగుతా ఉన్నాయి . న్యాయం అడిగితే అరెస్టులు చేస్తున్నారు అన్నారు, ఇలాంటి అక్రమార్కులు ను ఆపాల్సిన పోలీసులు అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నారా అన్నారు. ప్రస్తుతం తెలంగాణలో అక్రమార్కులదే రాజ్య నడుస్తా ఉంది అన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు బాధితులు పక్షాన పోరాటం చేస్తామని అన్నారు. వారి వెంట సిపిఐ నాయకులు యార్లగడ్డ భాస్కరరావు గారు, అత్తులూరి వెంకటరామారావు గారు మురహరి రాంబాబు గారు ఉన్నారు.. వైయస్సార్ టి పి సోయం వీరభద్రం పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**దమ్మపేట, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండిగులపల్లి గ్రామానికి చెందిన పూసి నాగరాజు దమ్మపేట అత్తగారు ఇంటికి వచ్చి తిరిగి ప్రయాణంలో మల్లారం గ్రామ శివారులో మట్టి డాక్టర్ ఢీకొని మృతి చెందడం జరిగింది నాగరాజుకు ఇద్దరు పిల్లలు నాగరాజు కుటుంబానికి టీపీసీసీ కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు లక్ష రూపాయలు పిల్లల పేరిట డిపాజిట్ చేస్తానని హామీ ఇచ్చారు తగనంతరం నాగరాజు కుటుంబీకులు శవాన్ని రోడ్డుపై నుంచి రాస్తారోకో నిర్వహించారు నాగరాజు కుటుంబానికి న్యాయం చేయాలని పలు పార్టీల నాయకులు రాస్తారోకోలో పాల్గొని సంఘీభావం తెలియజేశారు. వారిలో తాటి వెంకటేశ్వర్లు జారే ఆదినారాయణ సోయం వీరభద్రం యార్లగడ్డ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.





# అకాల వర్షం అపార నష్టం

## – తడిసిన ధాన్యం మొక్కజొన్న – వడగండ్ల వానతో పగిలిన రేకులు

**నేలకొండపల్లి, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షం రైతులకు అపార నష్టం కలిగించింది. కల్లాల్లో ఆరబోసిన ధాన్యం, మొక్కజొన్న, మిర్చి వంటి పంటలు తడిసి ముద్దయ్యాయి. ఒక్కసారిగా గాలి దుమారంతో వచ్చిన వడగండ్ల వాన మండలంలో బీభత్సం సృష్టించింది. వర్షం నుండి కల్లాల్లో ఆరబోసిన పంట ఉత్పత్తులను కాపాడుకునేందుకు రైతులు ఉరుకులు పరుగులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో వడగండ్ల వానతో ఓ ఇంటి పైకప్పు రేకులు పగిలిపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మండల వ్యాప్తంగా అనేక గ్రామాల్లో పంట ఉత్పత్తులు మొత్తం తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు లోనయ్యారు.

ఆరుగాలం కష్టించి అనేక వ్యయ ప్రయాసల కోర్చి పంటలు పండిస్తే అమ్ముకునే సమయంలో అకాల వర్షం తాకిడితో పంట మొత్తం తడిసిపోవడంతో రైతులు లబోదిబో మంటున్నారు. గత రెండు విడతలుగా అకాల వర్షంతో కల్లాల్లోని పంట ఉత్పత్తులు మొత్తం తడిసి తీవ్ర నష్టం కలిగించినందున ప్రభుత్వం తక్షణమే స్పందించి తగిన పరిహారాన్ని అందించాలని రైతులు, వివిధ పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# 25న బిఆర్ఎస్ కొత్తగూడెం నియోజకవర్గ ప్రతినిధుల సమావేశం

## – కొత్తగూడెం జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 23 (మనం ప్రతినిధి) :** ఎమ్మెల్యే వనమా నాయకత్వంలో ఈనెల 25న జరుగు బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ప్రతినిధుల సమావేశానికి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు పిలుపునిచ్చారు. ఆదివారం కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కంచర్ల చంద్రశేఖరరావు మాట్లాడుతూ, ఈనెల 25 వ తేదీన కొత్తగూడెం క్లబ్లో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు నాయకత్వంలో కొత్తగూడెం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీ నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు మద్దిరాజు రవిచంద్ర, శ్రీ బండి పార్థసారథి రెడ్డి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , జిల్లా ఇన్చార్జ్ ఎమ్మెల్సీ భాను ప్రసాద్, ఎమ్మెల్సీ తాతా మధుగారు, టీబీజీకేస్ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ వెంకట్రావు పాల్గొంటారని చుంచుపల్లి మండలం నుండి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఈ సమావేశానికి తరలిరావాలని జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు



కోరారు. ఈ సమావేశంలో చుంచుపల్లి ఎంపీపీ బాదావత్ శాంతి, ఎంపీటీసీ కూసాని వీరభద్రం, కో ఆప్షన్ సభ్యులు ఆరిఫ్ ఖాన్, టిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు అనుదీప్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెయింటర్ రాజేష్, బొమ్మిడి శ్రీకాంత్, కాసాని శ్రీనివాసరెడ్డి, లక్ష్మణ్ నాయక్, రాజా, ఉప సర్పంచ్ శ్రీహరి, రామారావు, కుమారస్వామి, గడ్డం వెంకటేశ్వర్లు, హమీద్, రవి, గోపి, బాదావత్ శ్రీకాంత్, శివ, తోగర రాజశేఖర్, రామన్ మరియు స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ట్రాక్టర్ ఢీకొని యువకుడు మృతి

## – మృతదేహంతో కుటుంబ సభ్యులు ధర్నా

**దమ్మపేట, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మట్టిలోడుతో అతివేగంగా ట్రాక్టర్ ఢీకొనడంతో గండుగలపల్లి గ్రామానికి చెందిన పూచి నాగరాజు వయసు 30 అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. దీనిపై ఆగ్రహించిన కుటుంబ సభ్యులు అక్రమ మట్టితోలకాల వల్ల అతి వేగంగా ట్రాక్టర్ తగలడంతో చనిపోయాడని కుటుంబ సభ్యులు ధర్నాకి దిగారు విషయం తెలుసుకున్న తాటి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యుల సంఘీభావం తెలియజేసి మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన ధర్నాలో పాల్గొన్నారు కాంట్రాక్టర్ ఎటువంటి స్పందన లేకపోవడంతో శవాన్ని రోడ్డుకి తీసుకువచ్చే ప్రయత్నంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు సిపిఐ పార్టీ నాయకులు యార్లగడ్డ భాస్కరరావు పోలీసులు అరెస్టు చేయడం జరిగింది తదనంతరం శవాన్ని రోడ్డుపై తీసుకుని వచ్చి వాహనాలు నిలిపేయడంతో మధ్య వర్తలు కొంత డబ్బులతో రాజీ కుదర్చటంతో వివాదం సద్దుమణిగింది

# నిరుద్యోగ నిరసన ర్యాలీని జయప్రదం చేయండి

## – డాక్టర్ మద్ది శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం , ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** ఏప్రిల్ 24 న ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి మయూరి సెంటర్ వరకు, సాయంత్రం 4 గంటలకు పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నిరుద్యోగ నిరసన ర్యాలీ కీ విద్యార్థులు, నిరుద్యోగులు యువకులు, మహిళలు, వేలాదిగా తరలిరావాలని టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా // మద్ది శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు రేణుకా చౌదరి, మరియు ముఖ్య నాయకులు హాజరు అవుతారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులను మోసం చేస్తున్నాయని, ప్రశ్న పత్రాల లీకులు సర్వసాధారణం అయ్యాయని, విద్యార్థుల, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటాలు ఆడుకుంటు న్నారని, ప్రభుత్వం ఇప్పటివరకు నిరుద్యోగులకు, ఎలాంటి నిరుద్యోగ భృతి ఇవ్వలేదని అన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డికి పొన్నేకల్ వద్ద అత్యధిక మోటార్ సైకిల్స్ తో ఘన స్వాగతం పలుకుదాం అన్నారు.

# ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలి..

## – జాడి దేవేందర్ వరప్రసాద్



**కరకగూడెం, ఏప్రిల్ 23 (మనం న్యూస్):** పినపాక నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా జాడి దేవేందర్ వరప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పార్టీ సంస్థాగత నిర్మాణం గురించి దిశా నిర్దేశం చేశారు.బీ ఆర్ ఎస్ పార్టీ వైఫల్యాలను చూపిస్తూ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సంక్షేమ పథకాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రహరీ కృష్ణవేణి నాయక్, పార్లమెంటు కన్వీనర్ ముసుగు శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర గిరిజన మోర్చా కార్యనిర్వాహక సభ్యురాలు షర్మిల, రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడు జంపన సీతారామరాజు, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడు గీసాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ కన్వీనర్ పున్నం బిక్షపతి, మెరుగు రవీందర్ నాథ్, నియోజకవర్గ పరిధిలోని మండల అధ్యక్షులు ధూళిపుడి శివప్రసాద్ లింగంపల్లి రమేష్,తాటిపాముల ఐలయ్య,కుంజ రామకృష్ణ పాల్గొన్నారు.

# వైభవంగా నారసింహునికి చందనోత్సవం



**భద్రాచలం, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** పట్టణం లోని శ్రీ అహోబిలమఠం లో లక్ష్మీనరసింహ స్వామి వారికి అక్షయ తృతీయ సందర్భంగా నారసింహ భీజాక్షరాలు సంఖ్య ముప్పై రెండు అని ఆదివారం నాడు స్వామి వారికి 32 కేజీలు చందనంతో చందనోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆలయౌ ప్రధాన అర్చకులు శ్రీమాన్ డా. కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ నారసింహునికి ఇష్టమైన ఈ చందనోత్సవం ప్రతి యేటా నిర్వహిస్తున్నామని, ఈ సంవత్సరం స్వామి వారి భీజాక్షరాలకు అనుగుణం గా ముప్పై రెండు కేజీల చందనాతో, చందనోత్సవ కార్యక్రమం నిర్వహించామని అక్షయ తృతీయ నాడు స్వామి ని చందనం లో దర్శించడం వలన సకల దోషాలు తొలగిపోతాయని అన్నారు . ఆదివారం సాయంత్రం 5గంటల నుండి స్వామి ఆవిర్భావ వేడుకలు జరగనున్నాయని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ అర్చకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బనిగండ్లపాడు మసీద్‌లో రంజాన్ ప్రార్ధనలు



**ఎర్రుపాలెం, ఏప్రిల్ 23 (మనం న్యూస్):** ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామ ముస్లిం సోదరులు రంజాన్ నెలలోని ఉపవాసదీక్షలు మరియు ప్రత్యేక నమాజులు పూర్తి చేసుకోని ఈరోజు 'ఈద్ ఉల్ ఫితర్ ' నమాజ్ తో ఈ పరవదినం జరుపుకున్నారు.. ఈ సందర్భంగా మసీద్ మౌలానా జానిమియా మాట్లాడుతూ రంజాన్ విశిష్టతను వివరించారు. ఉపవాసవ్రతాలు విజయవంతంగా ముగిసినందులకు దేవుడి పట్ల కృతజ్ఞతగా పేదలకు ఫిత్రాదానం విధిగా అందజేస్తారు అని ప్రభోదించారు .

# మిర్చి, మామిడి రైతులను ఆదుకోవాలి

## – సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 23 (మనం ప్రతినిధి) :** అకాల వర్షాలకు, గాలిదుమారానికి తీవ్రంగా నష్టపోయిన మామిడి, మిర్చి రైతులను ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాపితంగా శనివారం రాత్రి కురిసిన వర్షాని చేతికొచ్చిన మిర్చి, కల్లాల్లో నిల్వ ఉంచిన మర్చి నీటిపాలైందని, అదేవిదంగా ఈదురు గాలులకు మామిడి నేలమట్లమై నష్టం వాటిల్లిందన్నారు. అదేవిదంగా పేదలు నివాసముండే గుడిసెలు, రేకుల ఇండ్లు పూర్తిగా దెబ్బతిని నిరాశ్రయులయ్యారన్నారు. సంబంధిత అధికారులు జరిగిన నష్టంపై తక్షణమే సర్వే నిర్వహించి సంబందిత నివేదికను ప్రభుత్వానికి అందించి నష్టపోయిన రైతులకు, పేదలకు పరిహారం అందించే విధంగా సహకరించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంటల బీమాపై నిర్లక్ష్యం వహించడంవల్లే అతివృష్టి, అనావృష్టితో రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని, ఎప్పటికైనా పాలకులు రైతాంగా సమస్యలపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి నష్టపరిహారంపై ప్రకటన విడుదల చేసి రైతులకు, పేదలకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.

### ఇల్లందు వ్యవసాయ మార్కెట్ యార్డులో

# మేదరి (మహేంద్ర) కుల సంఘం ఆత్మీయ సమ్మేళనం

**ఇల్లందు, ఏప్రిల్ 23 (మనం న్యూస్)** : ఇల్లందు వ్యవసాయ మార్కెట్ లో ఇల్లందు మేదరి మహేంద్ర కుల సంఘ బంధువుల ఆత్మీయ సమ్మేళనం సంఘ అధ్యక్షుడు నీలం రాజశేఖర్ అధ్యక్షతన ఆదివారం ఆత్మీయ సమ్మేళనం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.ఈ సమ్మేళనంలో గౌరవ అధ్యక్షులు సిలివేరి సత్యనారాయణ మాట్లాడుతూ మేదరులు ఆర్థికంగా అభ్యున్నతి అయ్యి రాజకీయం గా రాణించాలని, మేదరి బంధువులందరూ సాంఘిక కార్యక్రమంలో ప్రజా చైతన్య కార్యక్రమంలో పాల్గొని మేదర్లు మేధావులని అనే విధంగా ఎదగాలి అని కొనియాడారు, మేదరి సంఘం అధ్యక్షులు నీలం రాజశేఖర్ మాట్లాడుతూ మేదరి సంఘం అభివృద్ధి, మేదరుల సంక్షేమం, అభ్యున్నత కోసం కృషి చేస్తామని మేదరులు రాజకీయంగా రాణించాలని, ఇల్లందు మేదరి భవన నిర్మాణం కోసం కృషి చేస్తామని ఈ సమ్మేలానికి విచ్చేసిన మేదరి బంధువుల అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఇల్లెందు పట్టణ కౌన్సిలర్ సిలి వెరి అనిత సత్యనారాయణ(మేదరి) ని ఘనంగా సన్మానించుకోవడం, అదేవిధంగా మేదరి పెద్దలు సైదులు ని, కొత్తూరు లక్ష్మి ని సన్మానించుకోవడం జరిగింది,ఈ కార్యక్రమంలో ప్రధాన



కార్యదర్శి, చందా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు వలిపి రెడ్డి రాజలింగం , కోశాధికారి యనమగల సైదులు , గౌరవ సలహాదారులు, వాసం వెంకటేశ్వర్లు , పోతూ రాజమల్లు ,శనగరపు యాదగిరి , సహాయ కార్యదర్శి లు, శనిగరపు శ్రీనివాస్ , కొంటూ రవికాంత్ , జిల్లా యువజన అధ్యక్షులు ఎనమగండ్ల రాజేందర్ , మేదరి మహిళల సభ్యులు పిల్లి రాజమ్మ , వలి రెడ్డి మనమ్మ , కొత్తూరు లక్ష్మి , పందిలా ఉమాదేవి , యనమగండ్ల లక్ష్మి , జయమ్మ , మేదరి యువకులు వినయ్, శ్రీహరి, అంజి,లిఖిత్,మహేష్, రాజు, మందీప్,వినయ్, మేదరి సభ్యులందరూ పాల్గొన్నారు.

# 25న మధిర నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల సభ

**మధిర, ఏప్రిల్ 23 (మనం న్యూస్):** ఈ నెల 25వ తేదీ అనగా మంగళవారం జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో మధిర పట్టణంలోని రెడ్డి గార్డెన్స్ నందు ఉదయం 10:00 గంటల నుండి జరిగే పార్టీ మధిర నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల సభ ఏర్పాటు చేయనున్నట్లు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ నామ నాగేశ్వరరావు , రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , బండి పార్థసారథి రెడ్డి , ఎమ్మెల్సీ, జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతా మధుసూదన్ , ఎమ్మెల్సీ, జిల్లా ఇంచార్జ్ శేరి సుభాష్ రెడ్డి , సీడ్స్ కార్పోరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు , రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు పాల్గొంటారని, మధిర నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఉన్న గ్రామాల నుండి పార్టీ ముఖ్య నాయకులు, మండల పార్టీల ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని జడ్పీ చైర్మన్ కోరారు.



# దేశ వ్యాప్తంగా కమ్యూనిస్టులకు పూర్వ వైభవం

### – సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**నేలకొండపల్లి, ఏప్రిల్ 23 (మనం న్యూస్)** : ముజ్జుగూడెంలో ఎర్రజెండా యాత్ర తిరిగి ప్రారంభమైందని సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఆదివారం రాత్రి మండలంలోని ముజ్జుగూడెం గ్రామంలో జోనల్ స్థాయి పార్టీ జనరల్ బాడీ సమావేశం సిరికొండ ఉమామహేశ్వరి అధ్యక్షతన జరిగింది. తొలుత గ్రామంలో పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలు, రైతులు, కార్మికులు కష్టజీవులు తరపున పోరాడుతూ సమసమాజ స్థాపన కోసం అనునిత్యం కృషి చేస్తున్నట్లు తెలిపారు. రానున్న కాలంలో దేశవ్యాప్తంగాను, తెలంగాణ రాష్ట్రంలో కూడా కమ్యూనిస్టులకు పూర్వ వైభవం రావడం ఖాయమన్నారు. అందులో భాగంగా కేంద్రంలోని మతోన్మాద బిజెపి పార్టీని గద్దె దించేందుకు కలిసి వచ్చే పార్టీలతో ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బండి



రమేష్, జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, నవీన్ రెడ్డి, సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు పిట్టల రవి, మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, నాయకులు ఏటుకూరి రామారావు, దుగ్గి వెంకటేశ్వర్లు, డేగల వెంకటేశ్వరరావు, మారుతి కొండలరావు, శాఖ కార్యదర్శి దండా సూర్యనారాయణ, ఉండేమోదుగుల జనార్దన్ రావు, సిరికొండ నాగేశ్వరరావు, దండా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# యోబును సత్కరించిన సిపిఐ జిల్లా నేతలు

**సత్తుపల్లి, ఏప్రిల్ 23 (మనం న్యూస్)** : సిపిఐ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపోరాత్ర జిల్లా బృందంలో ఎనిమిది రోజులు పాటు 21 మండలాల్లో యాత్ర పాల్గొనందుకు గాను శనివారం నాడు ఖమ్మం సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రజా పోరు యాత్ర బృందం తో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో సత్తుపల్లి మండల పార్టీ కార్యదర్శి తడకమళ్ళ యోబు కుమార్ నీ సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంత్ రావు సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మెమొంటో ఇచ్చి సత్కరించారు ఈ సందర్భంగా యోబు కుమార్ ని వారు అభినందించారు. ఈ సందర్భంగా యోబు కుమార్ మాట్లాడుతూ పార్టీ నిర్వహించిన ప్రజా పోరు యాత్రలో భాగస్వామినైనందుకు సంతోషంగా ఉందన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు అధ్యయనం చేయడానికి దోహద పడిందన్నారు సత్కరించి అభినందించిన జిల్లా నేతలకు ధన్యవాదాలు తెలిపారు,...



# పదోన్నతులు బదిలీలు సెలవుల్లో పూర్తి చేయాలి

### – జిల్లా మహిళా కార్యదర్శి నిర్మలా కుమారి

**సత్తుపల్లి, ఏప్రిల్ 23 (మనం న్యూస్)** : బంగారు తెలంగాణలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నాటి నుంచి నేటి వరకు ఉపాధ్యాయులకు పదోన్నతి లు కల్పించలేదని ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ విద్యారంగాన్ని భ్రష్టుపర్తిస్తుందని ,జిల్లా మహిళా కార్యదర్శి నిర్మలా కుమారి పత్రిక ప్రకటనలో తెలిపారు, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ వేసవి సెలవుల్లో పదోన్నతులు బదిలీల ప్రక్రియను పూర్తి చేయాలని ఆ దిశగా కోర్టులో పెండింగ్లో ఉన్న కేసులు పరిష్కరించే ప్రయత్నం ప్రభుత్వం సిద్ధ శుద్ధితో చేయాలని కోరారు, పూర్తి చేయలేని పక్షంలో ప్రభుత్వం పెద్ద ఎత్తున మూల్యం చెల్లించకు తప్పదని హెచ్చరిక చేశారు, ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కారుపల్లి నాగేశ్వరరావు, మహిళ జిల్లా కార్యదర్శి నిర్మలా కుమారి, సత్తుపల్లి మండల బాధ్యులుకే శ్రీనివాసరావు, ఉమామహేశ్వర్ రెడ్డి, మాజీ జిల్లా కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి రమేష్, జే మురళీమోహన్ కే వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అకాల గాలి దుమారం, వడగండ్ల వాన

(మొదటి పేజీ తరువాయి

వెంకటేశ్వరావు కి తెలియజేసి నామ స్పందించిన వారు మీకు న్యాయం జరిగేలా చూస్తానని ధైర్యం చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమం లొ వార్డు అధ్యక్షులు రఘు రెడ్డి యూత్ అధ్యక్షులు బొల్లా గోపి. బూడిగే నాగరాజు. పెద్దలు వెంకటనర్సయ్య. భాస్కర్. సైదులు. పాల్గొన్నారు. వెంటనే స్పందించిన కౌన్సిలర్ బృందానికి ధన్యవాదములు తెలియజేయడం జరిగింది... ఇల్లందు7వ వార్డులో దారుణమైన ఎదురుగాలులు ప్రజలు భయభ్రాంతులవు తున్నారు. మెయిన్ లైన్ లో కింద చెట్లు పెరిగి లైన్లో నుండి లోపటికి వెళ్లి పైదాకా పెరిగాయి చెట్ల మొక్కలు ఇక్కడ ఏ ప్రమాదం సమావేశంలో అర్థం కాని పరిస్థితి కరెంటుకు అంతరాయం ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకునే నాధుడే లేడా ఎవరికీ చెప్పుకోవాలి ఈ గోడునిఇల్లందు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# విరిగిన విద్యుత్ స్తంభం

**మనం ఖమ్మం రూరల్, ఏప్రిల్ 23( మనం న్యూస్)** : ఆదివారం సాయంత్రం 4.30నుండి 5గంటల వరకు విపరీతమైన గాలులతో కూడిన వడగళ్ళ వర్షం వల్ల ఖమ్మం రూరల్ మండలంలోని చిన వేంకటగిరి, గుర్రాలపాడు, పెద్ద తండా, వరంగల్ క్రాస్ రోడ్, వెంకటగిరి ఎస్సి, బిసి కాలనీ పరిధిలో బీభత్సమైన గాలు లకు ఫ్లెక్సీ లు గాలిలో లేచి కరెంటు స్తంబాల పైన ఉన్న తీగలకు తగిలాయి. గాలి తీవ్రతకు స్థభం విరిగి పడిపోయింది. గాలి దుమ్ము ప్రారంభం కాగానే విద్యుత్ సరఫరా నిలిపి చేయటం వల్ల పెద్ద ప్రమాదం తప్పిందని ఖమ్మం రూరల్ విద్యుత్ శాఖాధికారి అనంత్ ప్రకాష్ తెలిపారు. వర్షం తగ్గిన వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.



# విద్యుత్ షాక్ తో ప్రముఖ వ్యాపారవేత్త కొణతం రామచంద్రరావు మృతి

**మధిర,ఏప్రిల్23(మనం న్యూస్):** ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై ప్రముఖ వ్యాపారవేత్త కొణతం రామచంద్ర రావు మృతి చెందారు. మృతదేహాన్ని మధిర ప్రభుత్వ ఆసుపత్రి నందు జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు సందర్శించి నివాళులర్పించారు. వారి మృతికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.



# బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలను వాడవాడల ఘనంగా నిర్వహించాలి

**సత్తుపల్లి, ఏప్రిల్ 23 (మనం న్యూస్)** : ఈనెల 25వ తేదీన బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ గ్రామాన జండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టాలని పిలుపునిచ్చారు బీఆర్ఎస్ సత్తుపల్లి మండల అధ్యక్షుడు యాగంటి శ్రీనివాసరావు, సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం గ్రామ గ్రామాన బీఆర్ఎస్ దిమ్మలను ఏర్పాటు చేసి ప్రతాకావిష్కరణ చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు కూసం పూడి రామారావు, ఎంపీపీ దొడ్డ శంకర్రావు హైమావతి, ఒగ్గు శ్రీనివాసరెడ్డి శ్రీలక్ష్మి సర్పంచ్ కొత్తూరు, మోరంపూడి ప్రసాద్, మండల సర్పంచులు , బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు....



# అన్నదాతలు అధైర్య పడవద్దు...ప్రభుత్వం అండగా ఉంటుంది...

## –కలెక్టర్ శశాంక.



**మహబూబాబాద్, ఏప్రిల్ 23 (మనం ప్రతినిధి):** ఆకస్మాత్తుగా వచ్చిన ఈదురు గాలులు... అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని జిల్లా కలెక్టర్ శశాంక అభయమిచ్చారు. ఆదివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి శుక్రవారం రాత్రి ఈదురు గాలుల తో అకాల వర్షం, ఆకస్మికంగా కురవడంతో నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం మంజూరుకై సత్వరమే నివేదికలు అందించేందుకు అధికారులతో టెలి కాన్ఫెరెన్సు నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశిస్తూ...ఆరుగాలం కష్టించి పండించిన పంట వర్షపు నీటికి కొట్టుకుపోవడం, కోతకొచ్చిన మామిడి పంట నేలరాలిపోవడంతో రైతులకు అధికారులు అండగా నిలిచేందుకు నివేదికలు త్వరితగతిన రూపొందించి ఇవ్వాలన్నారు. జిల్లాలో మరిపెడ, నెల్లికుదురు, నర్సింహులపేట, చిన గూడూరు మండలాలలో ఎక్కువగా పంట నష్టం జరిగినట్లు సమాచారం ఉందన్నారు.వ్యవసాయ సంబంధిత అధికారులందరు క్షేత్రస్థాయి లో పర్యటించి పంటలను సందర్శించి వాస్తవ నివేదికలు సమర్పించాలన్నారు. పంటను కోల్పోయిన రైతుకు ధైర్యం చెప్పాలన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీఓ లు కొమరయ్య, రమేష్, జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, 4 మండలాల తహసీల్దార్ లు పాల్గొన్నారు.

# మహబూబాబాద్‌ను మోడల్ డిస్ట్రిక్ట్ చేస్తా

## – మహబూబాబాద్‌కి సాఫ్టువేర్ సహా ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు

## – మాజీ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బలరాం నాయక్



**మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** మహబూబాబాద్ లో రానున్న ఎన్నికల్లో విజయం నాదే అంటున్నారు కాంగ్రెస్ నేత బలరాం నాయక్. రైతుని రాజును చేయడమే మా లక్ష్యం అది రాహుల్ గాంధీతోనే సాధ్యం అంటున్న బలరాం నాయక్ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ఏకకాలంలో రెండు లక్షల రైతును రుణమాఫీ చేస్తామని ఇల్లు లేని నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు లేకపోతే ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని రైతులకు ఎకరానికి 15000 రూ కౌలు రైతులకు ఎకరానికి 12000 రూ ఇవ్వబోతున్నట్లు, అక్రమ భూముల ధరణి పోర్టల్ రద్దు చేస్తామని ఆయన వెలిబుచ్చారు.

**మహబూబాబాద్ అభివృద్ధికి నాంది పడింది నా హయంలోనే..**

మహబూబాబాద్ ను, నర్సంపేట ను ఏకకాలంలో మున్సిపాలిటీ చేసిన ఘటనను గుర్తు చేస్తూ గోదావరి సహా చాలా సూపర్ పాస్ట్ రైళ్లకు మహబూబాబాద్ లో హల్టింగ్ కల్పించానని నిలువ నీడ లేని బిసి పిల్లలకు కాకతీయ వర్సిటీలో 5 బీసీ హాస్టల్ ను తీసుకొచ్చాననీ ప్రతి మండలానికి ఒక మోడల్ స్కూల్ ఏర్పాటు చేశానని, ఏకలవ్య ,కేంద్రీయ విద్యాలయ లాంటి ఉన్నత స్థాయి పాఠశాలను మహబూబాబాద్ కు తరలించానని ఎస్సారెస్పీ లిఫ్ట్ ద్వారా ఈదులపూసపెల్లి చెరువుకు నీటిని తరలించి మహబూబాబాద్ కు డ్రింకింగ్ వాటర్ ఏర్పాటు చేశానని వెల్లడించారు. మాది చేతల పార్టీ మాటల పార్టీ కాదని వెల్లడించారు. మహబూబాబాద్ కు రింగ్ రోడ్డు అని చెప్పి ఏ ప్రొసీడింగ్స్ లేకుండా బారాసా నాయకులు రియల్ వ్యాపారస్తులతో కలిసి మహబూబాబాద్ నీ దోచుకుంటున్నారని మరోసారి బారాసా కు ఓటు వేసి గెలిపిస్తే మహబూబాబాద్ నీ అమ్మివేస్తరని ప్రజలకు హితవు పలికారు.

# అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## – కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి



**మరిపెడ, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :**అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తగిన నష్టపరిహారం చెల్లించి ,ఆర్థికంగా ఆదుకోవాలని ,కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఆదివారం మండలంలోని అనేపురం గ్రామంలోని అకాల వర్షాలకు నష్టపోయిన పంటలను కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గం ఇన్చార్జి జాటోతు రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో పంటలను పరిశీలించారు. అనంతరం రైతులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు !అకాలంగా గాలివాన రావడంతో మామిడి, తోటలు ,మొక్కజొన్న, వరి పంటలు ,పూర్తిగా నీలమట్టమయ్యాయి అన్నారు. కాలం కలిసి రాక పంటలు సరిగా పండక రైతులు ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో ప్రకృతి వైపరీత్యాల మూలంగా రైతుల పంటలు దెబ్బ తినడం చాలా బాధాకరమన్నారు .అధికారులు తక్షణమే స్పందించి పంటలు నష్టపోయిన రైతుల పంట పొలాలపై సమగ్ర విచారణ జరిపి ఎకరాకు లక్ష రూపాయల నష్టపరహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, పెద్ద బోయిన ఏలమల్లు, తాజ్ ద్దీన్,రవి నాయక్,సతీష్, తోట వెంకన్న ,బొట్టు నాయక్, రమేష్, వెంకటేశ్వర్లు రవి నాయక్ అనిల్, సంతోష్, సంపత్, మహేష్ ,రామకృష్ణ, రాజేష్, నరేష్, దేవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 25న బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సంబురాలు

**మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నేతలు, కార్యకర్తల సమావేశంలో నియోజకవర్గ స్థాయి నాయకులకు ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ దిశ నిర్ధేశం చేశారు. ఏప్రిల్ 25న నిర్వహించాలని నిర్ణయించామన్నారు.ఈ సమావేశానికి హాజరయ్యే పార్టీ ప్రతినిధులు విధిగా గులాబీ రంగు చొక్కాలు, మహిళలు గులాబీ రంగు చీరలు ధరించాలని సూచించారు. 25వ తేదీ ఉదయం అన్ని గ్రామాలు మండల కేంద్రాలలో బిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ చేసుకొని మహబూబాబాద్ పట్టణంలోని ఇల్లందు బైపాస్ రోడ్డులోని ఆర్తి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసే సమావేశానికి హాజరుకావాలని అన్నారు.

## గ్రామీణ వైద్యుల సేవలు అనితర సాధ్యం

**కురవి, ఎప్రిల్ 23 (మనం న్యూస్) :** మండల కేంద్రము ఓం పంక్షన్ హాల్ లో జరిగిన కురవి, సీరోల్ ఉమ్మడి మండల గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో భారత రాష్ట్ర సమితి యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవినాయక్ మాట్లాతూ గ్రామీణ వైద్యుల సేవలు అనితర సాధ్యమని అన్నారు. సమస్యలు ఏవైనా ఉంటే ఎమ్మెల్యే రెడ్యానాయక్, తమ అధినాయకుల దృష్టి కి తీసుకెళ్ళి పరిష్కరిస్తానని తెలిపారు. అనంతరం క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.

# మనం మహబూబాబాద్

## రేణ్యా తండాలో పోలీసుల కార్డెన్ సెర్చ్



**కొత్తగూడ, ఏప్రిల్ 23 (మనం న్యూస్ ):** మండలంలోని రేణ్యా తండాలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు ఇందులో భాగంగా సరైన పత్రాలు లేని 14ద్విచక్ర వాహనాలు సీజ్ చేసారు మరియు తండాలో అక్రమంగా నిలువచేసిన 20లీటర్ల గుడుంబా, 100లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి ముగ్గురుపై కేసు నమోదు చేసారు. ఎస్ఐ నగేష్ మాట్లాడుతూ గ్రామాల్లోకి అపరిచిత వ్యక్తులు ఎవరు వచ్చినా వెంటనే సమాచారం అందించాలని చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే శిక్ష తప్పదని మావోయిస్టులకు సహకరించవద్దని హెచ్చరించారు. ఈ దాడుల్లో కొత్తగూడ ఎస్ఐ నగేష్, గూడూరు అదనపు ఎస్సై దిలీప్ ఆర్ఎస్ఐ, సివిల్ స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ నిరసన ర్యాలీని జయప్రదం చేయండి



**గార్ల, ఏప్రిల్ 23 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేపట్టే నిరుద్యోగ నిరసన ర్యాలీని జయప్రదం చెయ్యాలని గార్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దానియాకుల రామారావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక వర్తకసంఘ భవనంలో ఆదివారంనాడు మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో నిరుద్యోగ నిరసన ర్యాలీ సన్నాహక సమావేశాన్ని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశానికి 20 పంచాయతీల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం నుండి 500 మంది కార్యకర్తలతో ర్యాలీలో పాల్గొనున్నట్లు తెలిపారు. పార్టీ అభిమానులు,కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి. కృష్ణ గౌడ్, ఎంపీటీసీ మలోత్ వెంకటలాల్, పృధ్వి నాయక్,,శంషాద్ బేగం, అనుముల గంగ,కమల, పసుపులేటి.రామారావు,గొను నగేష్,విఠల్, హరి, పడితీయా,బూక్యా నవీన్,శేఖర్,సుందర్, తదితరులు పాల్గొన్నారు.

## మేడేను విజయవంతం చేయండి : మాధవి



**మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** మహబూబాబాద్ పట్టణంలోనీ స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐకేపీ వి ఓ ఏ ల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మారిపెల్లి మాధవి అధ్యక్షతన వి ఓ ఏ ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాట్లాడిన మాధవి మే 1 వ తేదీన బి ఆర్ టి యూ అధ్వర్యంలో అన్ని మండలాల్లోని కార్మికులు పెద్ద ఎత్తున మహబూబాబాద్ టౌన్ కేంద్రం కు తరలి వచ్చి మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి మేడే సందర్భంగా కార్మికులందరు శుభవార్త వినవచ్చని మాధవి వెలిబుచ్చారు .

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తి మృతి

**గార్ల, ఏప్రిల్ 23 (మనం న్యూస్):** ఎదురెదురుగా వస్తున్న రెండు ద్వి చక్ర వాహనాలు గుద్దుకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం గార్ల మండలంలోని రాంపురం గ్రామంలో చోటుచేసుకుంది. గార్ల ఎస్ఐ బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం గార్ల మండలం రాంపురం గ్రామానికి చెందిన గుండా రాంరెడ్డి (57) ఉదయం 5.30గం.ల ప్రాంతంలో పాలు పోయటానికి రంపూరం నుండి పులిగుట్ట తండాకు టివిఎస్ ఎక్స్ఎల్ పై వెళుతుండగా డోర్నకల్ మండలం చింతల్ తండా గ్రామానికి చెందిన తేజావత్ శంకర్ బండిని అజాగ్రత్తగా నడుపుకుంటు ఎదురుగా వస్తున్న రాంరెడ్డి బండిని గుద్దడంతో రాంరెడ్డి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం బాడీని కుటుంబ సభ్యులకు అప్పజెప్పినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. మృతుడుకి భార్య కుమారుడు ఉన్నట్లు కుమారుడు గుండా ఉపేందర్ రెడ్డి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకన్న తెలిపారు. రాంరెడ్డి అకాల మరణంతో రాంపురం గ్రామంలో కుటుంబ సభ్యులు రోధనలతో విషాద ఛాయలు అలుముకున్నాయి.